


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 05 జూన్ 2025 పేజీలు 08


# అక్రమార్కుల చెరలో చెరువు శిఖం భూమి



- ఎఫ్ టి ఎల్ ఏర్పాటెప్పుడు
- శాఖల సమన్వయ లోపం
- కబ్జాదారులకు వరం
- ఆందోళనలో మత్స్య కారులు

2లో

## మాదకద్రవ్యాల నిర్మూలనపై

# విస్తృత ప్రచారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ జూన్ 4, సూర్య మేజర్ న్యూస్.**


నిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావవంతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతిరథం –ప్రజా చైతన్యం, ప్రచార రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ( మిగితా...2లో )



## వెదురు బొంగు తరలిస్తున్న రెండు వాహనాలు పట్టివేత

**జన్నారం, జూన్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం ఇస్లాంపూర్ అడవిలో నుంచి అధికారుల కళ్ళు కప్పి రెండు వ్యాన్లలో తరలిస్తున్న వెదురు బొంగును బుధవారం సాయంత్రం గ్రామస్తుల సహకారంతో అటవీ అధికారులు పట్టుకున్నారు.వెదురు బొంగు లోడుతో అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న కొందరు జర్నలిస్టులు వెళ్లగా కిష్టాపూర్, చర్లపల్లి గ్రామాల మధ్య వాహనాన్ని ఆపారు.ఈ వెదురు బొంగు ఎక్కడి నుంచి వస్తున్నాయని కొందరు విలేకరులు వ్యాన్ డ్రైవర్‌ను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పడంతో వెంటనే జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావుకు ఫోనులో సమాచారం ఇవ్వగా వెంటనే ఆమె డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మమత,బీట్ ఆఫీసర్లు లాల్ బాయ్,తిరుమలేష్‌లను అక్కడికి పంపించారు. ముందుగా ఆ రెండు వాహనాలను అటవీ అధికారులు రేంజ్‌కి తరలించారు.ఇది గత కొంతకాలంగా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయంలో స్థానిక ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావును సంప్రదించగా ఈ బొంగు అక్రమ రవాణాపై విచారణ జరుగుతుందని, పూర్తి వివరాలు రాగానే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం ఆ వాహనాలను తమ ఆధీనంలో పెట్టుకోవడం జరిగిందన్నారు.






## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

# భూసమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జైపూర్,జూన్04,సూర్య మేజర్ న్యూస్ :**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీవర్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణలతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )




## రైతుపై ఆగ్రహించిన ఏఎస్సై సస్పెండ్

**- ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క**

**- ఏఎస్సై ను సస్పెండ్ చేసిన ఎస్పీ జానకి షర్మిల**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ లో భూ భారతి సదస్సులో ఒక అమానుష ఘటన చోటుచేసుకుంది. పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు భూభారతి సదస్సులో తన సమస్యను చెప్పుకునేందుకు ఎమ్మార్వో ఆఫీస్‌కి వచ్చాడు.తన సమస్యను వివరిస్తున్న తరుణంలో ఖానాపూర్ ఏఎస్ఐ రామచందర్ కనికరం లేకుండా దౌర్జన్యంగా రైతును



ఎమ్మార్వో ఆఫీస్ నుండి బయటకు తోశాడు. అక్కడే ఉన్న పలువురు ఇదంతా వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది. ( మిగితా...3లో )

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాద్ (బజార్ హత్నూర్)సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పిప్రి గ్రామం లో రెండు ఇళ్ళ నిర్మాణానికి కలెక్టర్ భూమిపూజ చేశారు మొత్తం 17 ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ అనంతరం లబ్దిదారులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద వారికి సొంత ఇంటి నిర్మాణం పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి



ఒక్కరికి ఇల్లు నిర్మించాలన్న ద్రుఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. (మిగితా. 3లో)


సూర్య
www.suryaa.com
గురువారం 05 జూన్ 2025

# అక్రమార్కుల చెరలో చెరువు శిఖం భూమి


- ఎఫ్ టి ఎల్ ఏర్పాటెప్పుడు
- శాఖల సమన్వ లోపం
- కబ్జాదారులకు వరం
- అందోళణలో మత్స్య కారులు



చెరువులో జెసిబితో తవ్వకాలు (ఫైల్ ఫోటో)



2018లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన చెరువు పరిరక్షణ సమితి( ఫైల్ ఫోటో )



IRRIGATION & CAD DEPARTMENT

From:
Sri M.Venugopal Rao, B.Tech.,
District Irrigation Officer and
Executive Engineer, I&CADD.,
I.B.Division, Mancherial.

To
The Station House Officer.,
Luxettipet (V&M),
Mancherial Dist.

Lr.No.EE/IBD/MNCL/DB/D4/HD/ 913/17 Date: -03-2018.

Sir,

Sub:- Minor Irrigation - Luxettipet (M) Large Tank near Itikyala (V), Luxettipet (M) - Illegal Constructions and layouts in the FTL area of the Minor Irrigation sources - Regarding.

Ref:- T.O Lr.No.EE/IBD/MNCL/DB/D1/897/M, Dt:19.03.2018 addressed to the Grama Panchayat Secretary Luxettipet under intimation to District Collector Mancherial and Revenue Divisional Officer Mancherial.

* * *

It is to inform that some unauthorized persons are encroaching in to the full tank level area of the Minor Irrigation source namely Large Tank near Itikyala (V), Luxettipet (M) and leveling ground in the F.T.L area and constructing the houses.

Therefore, I request the Station House Officer Luxettipet to kindly inspect the tank and stop the Illegal constructions, Raising the ground levels by the unknown persons in the tank bed area etc if found. Further as per G.O MS.No.571 Revenue Department, Dated:14-09-2012 the Illegal constructions and leveling in the Tank bed area are prohibited.

An early action is requested in the matter.

Yours faithfully

Sd/-
Executive Engineer, I&CADD,
I.B. Division, Mancherial

1. Copy submitted to the District Collector Mancherial for favour of kind information.
2. Copy submitted to the Assistant Commissioner of Police Mancherial for favour of kind information and necessary action in the matter.
3. Copy to the Tahasildar Luxettipet (M) for information and with request to inspect the Large Tank near Itikyala (V) and take necessary action regarding Illegal constructions, leveling of the Ground level in the Tank bed area by the unknown persons if found.
4. Copy to the Deputy Executive Engineer, I.B Sub - Division, Mancherial for information and necessary action in the matter.

Executive Engineer, I&CADD,
I.B. Division, Mancherial.

2018లో స్థానిక ఎస్సైకి డిఈ పంపిన లెటర్ ( ఫైల్ ఫోటో )





చెరువులోని వచ్చే నీటి ప్రవాహాన్ని దారి మళ్ళింపు

**మంచిర్యాల ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా లక్షేటి పేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్),బఫర్ జోన్‌ల శాశ్వత హద్దుల లేమితో అక్రమార్కుల చెరలో చెరువు శిఖం భూమి కబ్జాలకు గురువుతున్నది.గొలుసు కట్టు విధానంలో పూర్వ కాలంలో చెరువులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో నీరు ఉండేలా చూసారు.అలా ఏర్పాటు చేసిన చెరువులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు నిర్లక్ష్యం వహించడంతో స్థిర వ్యాపారం చేసే వారికి ఇటిక్యాల చెరువు కల్ప వృక్షంగా మారిందనడంలో ఏలాంటి సందేహం లేదనడానికి నిదర్శనం ప్రస్తుం అక్కడ జరుగుతున్న తీరే నిదర్శనం.ఇటిక్యాల పెద్ద చెరువు మీద ఆధారపడి వందలాది మత్స్యకారులు జీవనోపాదిని పొందుతున్నారు.ఇటిక్యాల చెరువు ఆయకట్టు కింద వందలాది ఎకరాల సాగు భూమికి ఈ చెరువు నీరే ఆధారంగా రైతులు వారి భూములను సాగుచేసుకుంటున్నారు.చెరువును కాపాడాల్సిన అధికారులు " మామూలు " గా తీసుకోవడంతో స్థిర వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నది.చెరువు పూడికతీత పేరుతో మట్టి తవ్వకాల పనులను చేపట్టారు.చెరువులో నుండి తీసిన మట్టిని రైతులు వారి పోలాలలో పోసుకోవాలి,దీనితో భూమిలో సారం పెరిగే అవకాశాలతో పాటు చెరువు నీటి సామర్థ్యాన్ని పెంచడానికి దోహద పడుతుందనే కారణంతో చెరువులోని మట్టి తొలగింపు పనులు చేపడుతారు.ఈ మట్టి తొలగింపు పని స్థిర వ్యాపారులకు వరంగా మారిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.మట్టి తొలగింపు అసరగా చేసుకొని చెరువులోని మట్టిని తొలగించి అదే చెరువు చివరిలో పోయడం వెనుక అంతర్యం అక్కడ ఉన్న భూమిని కజ్జా చేయడానికి చేస్తున్న ప్రయత్నంలాగా ఉన్నదని మత్స్యకారులు పేర్కోంటున్నారు.

## ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్‌ల ఏర్పాటులో అధికారుల అలసత్వం...

ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్‌ల ఏర్పాటులో రెవెన్యూ,ఇరిగేషన్ అధికారలు ఉమ్మడి సర్వే చేపట్టాల్సి ఉండగా ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారుల సమన్వయ లోపంతో చెరువు పరిరక్షణ ప్రశ్నర్థాకంగా మారుతున్నది.చెరువు పరిరక్షణ కోసం మత్స్యకారులతో పాటు పరిరక్షణ కమిటీ నాయకులు పలు అందోళనకార్యక్రమాలను చేపట్టిన్పటికి రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులలో స్పందన కరువైందని వాపోతున్నారు.

### చెరువు కబ్జాతో మత్స్యకారులలోఅందోళన ...శ్రీకాంత్,మత్స్యకారుడు



ఇటిక్యాల పెద్ద చెరువులో అక్రమంగా మట్టిని పోసి కొందరు చెరువు ఖిఖం భూమిని కబ్జ చేయాలని చూస్తున్నారని,దీనితో ఈ చెరువు పై తాతల కాలం నుండి చాపలను పట్టుకొని జీవనోపాదిని పొందుతున్నామని మత్స్యకారులు అందోళన చెందుతున్నారు.ఇటిక్యాల చెరువు కబ్జాలకు గురికాకుండా ఇరిగేషన్,రెవెన్యూ అధికారలు ఉమ్మడిగా సర్వే నిర్వహించి ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్‌ల హద్దులను గుర్తించి మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతున్నారు.



### కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలి... సప్ప రవి,చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్

ఇటిక్యాల పెద్ద చెరువు శిఖం భూములు కబ్జాలకు గురికాకుండా చూడాలని గత పది సంవత్సరాల నుండి అందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని,అయినప్పటికి రెవెన్యూ,ఇరిగేషన్ అధికారలు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని చెరువు పరిరక్షన కమిటీ కన్వీనర్ సప్ప రవి పేర్కోన్నారు.అన్యాక్రాంతం అవుతున్న చెరువు శిఖం భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్లకు పలు దఫాలుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.అయిన ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు శూన్యమని అన్నారు.రాబోయే రోజులలో చెరువు ఆయకట్టు కింద ఉన్న రైతులను సైతం అందోళన కార్యక్రమాలలో పాల్గొనేలా చేసి చెరువును కబ్జ కోరల నుండి కాపాడానికి వెనుకాడేది లేదని అన్నారు.చెరువు పరిరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,హైకోర్టు మెట్లు ఎక్కడానికి కూడా సిద్దంగా ఉన్నామని అన్నారు.

---

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలోనూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,జూన్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. బుధవారం జిల్లాలోని లింగాపూర్ మండలం గమ్నూరు గ్రామంలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి హాజరై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులు తమ భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు రెవెన్యూ సరస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, పేరు సవరణ, విస్తీర్ణ సవరణ, మిస్సింగ్ సర్వే నెంబర్, నిషేధిత జాబితాలో నమోదైన భూములు వంటి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిర్పూర్ యు మండలం భూర్నూర్ (బి) గ్రామంలో, జైనూర్ మండలం పవార్ గూడ గ్రామంలో చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రహ్లాద్,అడభీమ్ రావ్,పెద్దిరాజు,రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.






## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి....**

ఈ దరఖాస్తులను రికార్డులతో నది చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 46 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి. రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి

# భూమిపూజ

## - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి...

భూమిపూజ చేసుకున్న తరువాత వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని, మధ్యలో పనులు ఆపకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. విడతల వారిగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ



ఇళ్లు రానివారికి తప్పకుండా వస్తాయని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన అన్నిటికీ డబ్బులు



వెంటనే ఇవ్వాలని సూచించారు, ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు పత్రాలు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు.అనంతరం ఆర్ యస్ ఈ టి ఐ ఆద్వర్యం లో నిర్వహించిన బజార్ హత్నూర్ మండలం పిప్రి రైతువేధిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ లో భాగంగా ఉమెన్స్ టైలర్ శిక్షణా పొందిన 35 మందికి సర్టిఫికెట్లు అందజేసి, కిట్లు పంపిణి చేసి నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ,మంచి బిజినెస్ ఏర్పాటుచేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి గ్రామీణ బిపిఎల్ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ నైపుణ్య పెంపును నిర్ధారించడానికి రూపొందించబడిన ప్రత్యేక సంస్థలు.వీటిని రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బ్యాంకులు ప్రోత్సహించి నిర్వహిస్తాయి.(గ్రామీణాభివృద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) పై ఆధారపడింది, భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని గ్రామ భూ సమస్యలకు నూతన భూ భారతి చట్టం ద్వారా అధికారులు సత్వర పరిష్కరిస్తారని, అందుకు ఈ సదస్సులను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతపురం గ్రామం లో అంగన్వాడి, గ్రామపంచాయితీ భవనాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా కలెక్టర్ స్పందించి తక్షణమే తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అలాగే టెంబి, అనంతపూర్ గ్రామంలో నిర్వహించిన సదస్సులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, ఏమ్ ఆర్ ఓ శ్యామ్ సుందర్, డి ఎం ఇండస్ట్రీ పద్మ భూషణ్, లీడీఎం ఉత్తం కుమార్, డైరెక్టర్ మహ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుపై ఆగ్రహించిన ఏఎస్సై సస్పెండ్
## - ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క
## - ఏఎస్సై ను సస్పెండ్ చేసిన ఎస్పీ జానకి షర్మిల

మొదటి పేజీ తరువాయి...

### ఘటనపై ఎక్స్ లో పోస్ట్ చేసిన హరీష్ రావ్

ఈ ఘటనపై బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సమస్య చెప్పుకునేందుకు తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వృద్ధ రైతు పట్ల ఇంత కర్కాషంగా వ్యవహరిస్తారా ? ఇదేనా మీరు చెబుతున్న ప్రజాపాలన, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎంత అత్యుత్సాహం ప్రదర్శించడం పోలీసులకు అవసరమా? నాడు లగచర్ల లంబాడి రైతన్నల చేతులకు బేడీలు వేశారు ? నేడు ఖానాపూర్లో వృద్ధ రైతు మెడలు పట్టి గెంటేశారు.ఎద్దేడ్చిన ఎవుసం,రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు ఈ సంగతి మరిచిపోయి ఇంత క్రూరంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం, రైతుపై చేయి చేసిన పోలీసు పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎక్స్ లో పోస్ట్ చేశారు.

### స్పందించిన మంత్రి సీతక్క, ఏఎస్సై సస్పెండ్

పాత ఎల్లాపూర్ గ్రామంలో జరిగిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ కాగా మంత్రి సీతక్క ఈ విషయాన్ని చూసి వెంటనే నిర్మల్ ఎస్పీ జానకి షర్మిలతో మాట్లాడారు, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్ఐ పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటు,రామచందర్ ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల సస్పెండ్ చేశారు.

## దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి
## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,జూన్04, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో భాగంగా పైలెట్ మండలంగా ఎంపికైన భీమారం మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక తహశిల్దార్



జ్యోతి, రాంచందర్లతో కలిసి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, తిరస్కరించబడిన దరఖాస్తులకు సంబంధించి వివరాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా



వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు అందుబాటులో వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

# భూసమస్యల పరిష్కారం


## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూర్,జూన్04. సూర్య మేజర్ న్యూస్ :**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీవర్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం బుద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ మల్లికార్జున్తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో 'పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం' తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక



చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం. జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు, జిల్లాలోని భీమారం, మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు రూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న వంటశాల నిర్మాణ పనులు పరిశీలించి వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేసే. విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 20 పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. మిషన్



భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 20 ద్వారా త్రాగునీటిని అందించేందుకు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి
## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండలం కేంద్రంలోని గౌరికోలాంగూడ కు వెళ్లే రోడ్డు మార్గంలో గల లో లెవెల్ వంతెన పనులు, జైనూర్ బస్ స్టాప్ సమీపంలో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫాగింగ్ మిషన్ అందుబాటులో ఉంచుకోవాలని, రానున్న




వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి క్లోరినేషన్ చర్యలను రోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు మంజూరైన మందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని, మొదటి మార్క్ అవుట్ ఫోటోలను ఈ నెల 9వ తేదీలోగా అన్ని గ్రామపంచాయతీలలో పూర్తి చేయాలని తెలిపారు. పి. వి. టి. జి. గ్రామాలలో లబ్ధిదారుల కుటుంబ వివరాలు జన్ మన్ యాప్ లో నమోదు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలోని గర్భిణుల జాబితా సేకరించి రానున్న వర్షాకాలంలో ప్రతివ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సంబంధిత ఆసుపత్రులలో చేర్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో వ్యవసాయానికి సంబంధించిన పనులు, భూగర్భ జలాలు పెంపొందించే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న వర్షాకాలంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు ఎందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఉపాధి హామీ ఎ.పి.ఓ., ఇంజనీరింగ్ కన్సల్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వీడియో జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో పాత ఎల్లాపూర్ రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్సై రామచందర్ ను పోలీస్ శాఖ తరపున సస్పెండ్ జరిగింది అని అన్నారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులంతా సహకారం అందించాలని సూచించారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు రెండో దశలో భాగంగా ఈ నెల 03 నుంచి 20 వ తేదీ వరకు అన్ని మండలాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 36 రెవెన్యూ గ్రామాలలో 1000 కి పైగా సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యల దరఖాస్తులను సమర్పించి, పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి. కవిత. డిప్యూటి తహశీల్దార్ రామ్ లాల్. ఆర్ ఐ మాజిత్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం.

**మంచిర్యాల టౌన్, జూన్ 4,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టన భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ కు వార్డులో నెలకొన్నటువంటి వివిధ సమస్యల పరిష్కారం కోసం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.మంచిర్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో డ్రైనేజీలు సక్రమంగా క్లీన్ చేయకపోవడం వల్ల డ్రైనేజీ వాటర్ రోడ్లమీదకి వచ్చి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వార్డుల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల చెత్తను రోడ్ల పైన వేయడం వల్ల పారిశుద్యం లోపించింది.మిషన్ భగీరథ పైపు లేని పగిలి నీరు లీకై రోడ్లపై ప్రవహిస్తుంది ఈ సమస్య ప్రజలకు ఇబ్బందిగా మారింది.చెత్తను సక్రమంగా తీయకపోవడం వల్ల ప్రతి కాలనీలో చిత్త పేరుకుపై ప్రజలు అనారోగ్య బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు.వివిధ వార్డుల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు గురయ్యి సరైన విద్యుత్ సదుపాయాలు లేక విద్యుత్ దీపాలు మరమ్మత్తులు లేక ఇబ్బంది పడుతున్నారు.మంచిర్యాల మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పార్కుల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు ఈ యొక్క పార్కులు అడ్డాగా నిలుస్తున్నాయి.కావున మంచిర్యాల పట్టణ ప్రజల కు ఇబ్బందులు కలుగుతున్నటువంటి ఈ సమస్యల మీద మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంచిర్యాల ఎమ్మెల్యే గెలిచి 18నెలలు కావస్తున్న కూడా పట్టణంలో ఉన్న వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయ్యారు అన్నారు.తక్షణమే ఈ యొక్క సమస్యలు పరిష్కరించనీ యెడల రానున్న రోజుల్లో మంచిర్యాల పట్టణ లో నెలకొన్న ఈ యొక్క సమస్యలు పరిష్కరించనీ యెడల వేరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పట్టణ ప్రజలతో కలిసి మంచిర్యాల కమిషనర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు అమిరశెట్టి రాజు, మంచిర్యాల బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం,ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్ వర్ధన్,జోగుల శ్రీదేవి,కర్రీ లచ్చన్న,గాజుల ప్రభాకర్,రాజబాబు,నాగుల రాజన్న,రాకేష్ రెన్వా,రెడ్డి మల్ల అశోక్, విజయ్,దేవరకొండ వెంకన్న,దుర్గా ప్రసాద్, రవీందర్,శివ,బింగి సత్యనారాయణ,పవన్, కుమారస్వామి,రాజు,అభిలాష్,ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 4 జూన్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీరాజ్, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, జిల్లా పరిషత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరై కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను



వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని స్వంత భవనాలు లేని గ్రామపంచాయతీ కార్యాలయాలు, పురోగతిలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపుల వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలు పూర్తి అయిన మేరకు బిల్లులు సమర్పించాలని తెలిపారు. భవన నిర్మాణానికి భూమి గుర్తించని ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ తెగల జనాభా అధికంగా ఉన్న అటవీ ప్రాంతాలలో భూమి అందుబాటులో లేనట్లయితే అటవీ భూమి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీల వారిగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎ.ఈ. ఈ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో మండల సర్వేయర్

**మంచిర్యాల టౌన్, జూన్ 4,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల మండల సర్వయర్ మంజుల లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడింది. ఏసీబీ డి ఎస్ పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల




ప్రకారం మండల సర్వేయర్ మంజుల, చైన్ మాన్ ఉదయ్ కుమార్ ఒక భూమి కొలత గురించి 1లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. ఉదయ్ ఫోన్ పే,కాష్ ద్వారా 26500 రూపాయలు తీసుకోని భూమి కొలవకపోగా,ఇంకో 30000 ఇస్తేనే భూమి కొలుస్తమన్నారు. దింతో భాదితుడు ఏసీబీ ని సంప్రదించగా, సరైన ఆధారాలు సేకరించి, సర్వేయర్ మంజుల, చైన్ మాన్ ఉదయ్ ని అదుపులోకి తీసుకున్నామన్నారు. గురువారం కోర్ట్ లో ప్రవేశపెడుతామన్నారు.

## రోడ్డుపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలి

**నస్పూర్, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్:**

రోడ్డుపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని చాలా సార్లు



విన్నవించిన ఫలితం లేదని, దూడ లచ్చయ్య అనే సింగరేణి రిటర్డ్ కార్మికుడు తెలిపారు. బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ, నస్పూర్ మున్సిపల్ 6వ వార్డులోని కృష్ణమూర్తినగర్ బోర్డు సమీపంలో సిమెంట్ రోడ్డు వేదల్పు లేదని అన్నారు. అయినా రోడ్డు కిరువైపుల ఉన్న వారు, రోడ్డు పైనే గద్దే కట్టి కూలర్లు పెట్టుకోవడంతో వాహనల రాకపోకలకు ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. ఎన్ని సార్లు చెప్పిన మున్సిపల్ ఆఫీసులో, కలెక్టర్ ఆఫీసులో, సింగరేణిలో ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం లేదన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండ రోడ్డుపై ఉన్న వాటిని తొలగించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ఆఫీసర్లు ఈ సమస్యపై దృష్టి నిలపలన్నారు.

## ప్రభుత్వ స్థలం, చెరువులు కాపాడాలని భూభారతి సదస్సులో వినతిపత్రం అందజేత

**చింతలమానేపల్లి, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్ వద్ద చెరువుక భూమికి



సంబంధించిన రికార్డు తెలుపాలని కోరుతూ డబ్బా గ్రామానికి చెందిన యువకులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. చెరువు దగ్గర ఉన్న భూమికి సంబంధించిన పూర్తి వివరాలను, చెరువుకు సంబంధించిన భూమి సర్వేనెంబర్ ప్రైవేట్ వాళ్ళ పేరున ఉన్నదా లేదా ఇరిగేషన్ పేరున ఉన్నదా లేదా ఇతర వారి పేరున ఉన్నదా అనే విషయాన్ని మా డబ్బా గ్రామస్థులకు తెలుపగలరని కోరుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జుమిడి సాగర్, దొంగ్రి సంతోష్, అంగొల్ల చిలుకయ్య, ప్రకాష్, బండ శేకర్, డబ్బా గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల ఆధారంగా దరఖాస్తులు పరిశీలించాలి -అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్

**వాంకిడి జూన్ 3,సూర్య మేజర్ న్యూస్**

రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను



రికార్డుల ఆధారంగా పరిశీలించాలని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్ అధికారులను సూచించారు. మంగళవారం మండలంలోని జైత్పూర్, ఘాట్జనగాం గ్రామాలలో భూభారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ఆయన పరిశీలించి దరఖాస్తులు స్వీకరించారు. సంబంధిత రైతులకు నోటీసులు జారి చేసి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## జన్నారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనూష

**జన్నారం, జూన్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం నూతన ఎస్సైగా గొల్లపల్లి అనూష బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై అనూష స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని, మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా రక్షణ వలయంగా ఉంటామని అన్నారు. ఏ సమస్యలున్న తమ



దృష్టికి తీసుకువస్తే పరిష్కరించుటకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత గంజాయి మోజులో పడి బంగారు జీవితాలను పాడు చేసుకోవద్దని, చిన్నచిన్న తగాదాలతో కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడవద్దు అన్నారు.

## కర్రె గుట్టల ఖనిజ సంపద పై కార్పోరేట్ వ్యవస్థ కన్ను - అఖిలపక్ష నాయకులు

**మంచిర్యాల టౌన్,జూన్ 4,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకురాలు అర్కలా హేమలత మాట్లాడుతూ కర్రె గుట్టల ఖనిజ సంపద పై కార్పోరేట్ వ్యవస్థ కన్ను పడిందన్నారు.దానికి కొనసాగింపుగా కేంద్ర





ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ప్రారంభించి మావోయిస్టులను,అక్కడ నివసించే అమాయక ఆదివాసిలను మట్టుబెడుతూ ప్రజాస్వామ్య విలువలను కాలరస్తుందాన్నారు.అగ్ర రాజ్యం అమెరికా చెప్పగానే ఓ పక్క చర్చలు జరుపుతుండగానే కాల్పుల ఉల్లంఘన చేసిన పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ నిలిపి వేసిన కేంద్రం,ప్రజాస్వామ్య భారత దేశంలో బడుగు బలహీన వర్గాల సమస్యలకోసం పనిచేస్తున్న మావోయిస్టులతో చర్చలు ఎందుకు జరపరు అని ప్రశ్నించారు.మావోయిస్టులను,అమాయక ఆదివాసిలను ఎలా చంపుతారు అని అడిగారు.చనిపోయిన వారి శవాలను కనీసం వారి కుటుంబాలకు అప్పగించక పోవటం ప్రజాస్వామ్యమా, మానావీయమా అని ప్రశ్నించారు.మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి సమస్య మూలాలను నిరోదించాలని కోరారు. ప్రజాస్వామ్యం లో ప్రశ్నించిన మావోయిస్టులను, ప్రతిపక్షాలను కేంద్రం ప్రభుత్వం నిరోదిస్తుందాన్నారు.ఇప్పటికైనా కార్పోరేట్ వ్యవస్థ కోసం కాకుండా,ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజల హక్కులను కాపాడే విధంగా వ్యవహరించాలి కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, అఖిల పక్ష నాయకులు,ప్రజ సంఘ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాలుగోన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ధృవపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

**జన్నారం, జూన్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల ఎంపీపీ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని పొనకల్, లింగయ్య పల్లి, బాదంపల్లి, చింతలపల్లి, జన్నారం గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల



మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బొజ్జు పటేల్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ మరో దఫా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం ఇల్లు రాని వారు బాధపడవద్దని, మరోసారి తప్పకుండా మంజూరు చేస్తామని అన్నారు. ఎవరైనా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని మభ్య పెట్టే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి డబ్బులు ఇవ్వకూడదన్నారు. ఈ విషయంలో తమ పార్టీవారు సైతం తప్పులు చేస్తే సహించబోను అన్నారు. అనంతరం పలు గ్రామాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అలాగే పొనకల్ సహకార సంఘం కార్యాలయంలో కందులు, జిలుగు, పెసర్లు విత్తనాలను సైతం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, సొసైటీ చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుభాష్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మేకల మాణిక్యం, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య, షాకీర్ హుస్సేన్, దుమల్ల రమేష్, కానుగంటి రాజన్న, దాముఖ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దాం

### - జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి తలపెట్టిన ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎ.టి.డి.ఓ. పురుషోత్తంతో కలిసి వసతిగృహాల సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ నెల 6వ తేదీన అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, స్వయం సహాయక సంఘాలు,ఎ.ఎ.పి.సి. సభ్యులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, పాత విద్యార్థుల భాగస్వామ్యంతో మారుమూల








ప్రాంతాలలో అవగాహన కల్పించాలని, ప్రతిజ్ఞ, బడిబాట ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ఇంటింటిని సందర్శించి బడి వయస్సు పిల్లలను నమోదు చేయాలని, జాబితా తయారు చేయాలని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించాలని, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించాలని, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్లోని కొమురంభీం కాంప్లక్స్లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయాలని, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి మండలని అభివృద్ధి పథంలో ముందు తీసుకెళ్తా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మండల అభివృద్ధిలో అహర్నిశలు శ్రమిస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ అన్నారు. బుధవారం రోజున మండలంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రేకుల షెడ్డు నిర్మాణంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు తిర్యాని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో ఆలయ నిర్మాణంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో నిధులు తీసుకువచ్చి ఆలయ నిర్మాణానికి కృషిచేసి, ఇప్పుడు ఆలయ అభివృద్ధి కోసం అనేక నిధులను తీసుకొస్తున్న గౌడ బిడ్డ జువ్వాజి అనిల్ గౌడ్ ను అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరించే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఆలయాలతో పాటు మండల అభివృద్ధిలో తన మార్కును కనబరుస్తానని ఉద్ఘటించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించి పరారీ గోడ నిర్మాణం కూడా చేపడతామని గౌడ కులస్తులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని అన్ని వర్గాల అభివృద్ధి తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మగొని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, గౌడ సంఘం మండల అధ్యక్షులు పెరుమండ్ల లచ్చాడు గౌడ్ గౌడ సంఘం




యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### దేవుడ్పల్లి గ్రామాన్ని

## పునరావాస కేంద్రానికి తరలించాలి

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దేవుడుపల్లి గ్రామస్తులు పునారావాస కల్పించాలని




బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం సమర్పించారు గత 14 సంవత్సరాల క్రితం దేవుడు పల్లి గ్రామాన్ని అడా ప్రాజెక్టు ముంపు ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించి వారి భూములకు నష్టపరిహారాన్ని అందజేసింది. 14 ఏళ్లు గడుస్తున్నా తమను పునరావాస కేంద్రానికి తరలించలేదు. గుత్తేదారుల నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం తమ ఇల్లులు కూలిపోయే స్థితిలో ఉన్నాయని అధికారులు స్పందించి తమను పురాణవస కేంద్రానికి తరలించాలని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే పస్వాడ గ్రామస్తులు తమ గ్రామానికి కేలిబి గ్రామం నుండి బీటి రోడ్డు వేయాలని వినతి పత్రం సమర్పించారువారికి జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ రమేష్ మద్దతు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**బేల, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఎంపీడీవో మహేందర్ కుమార్ భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందచేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంజయ్ గుండావర్, హరీష్,మాజీ జడ్పిటిసి రాందాస్, వామన్ వన్మాడే, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు..

పాటన్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ఇంద్రమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కే, సుహాసిని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, గులాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి. ఫలితాలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 ఎస్.ఎస్.సి. ఫలితాలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ విభాగంలో జిల్లాలోని జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.సి. ఫలితాలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ యోగేశ్వర్ (582), ఏల్పుల నరేందర్ (570), కొత్త అనిల్ (560)లు మంచి మార్కులు సాధించారని, జాతీయ స్థాయిలో ఎన్.ఎం.ఎం.ఎస్. ఫలితాలలో జిల్లాలో మొదటి స్థానం, జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, ఉపాధ్యాయ బృందం కృషి ఎంతో ఉందని అన్నారు. మేధ చారిటబుల్ ట్రస్ట్-హైదరాబాద్ అందిస్తున్న మేధా సంపూర్ణ శిక్షలో భాగంగా 5 సంవత్సరాలకు గాను ఇంటర్మీడియట్ కార్పొరేట్ విద్య, ఎం.బి.బి.ఎస్./ఐ.ఐ.టి. తదితర డిగ్రీ కోర్సులలో ఉచిత విద్యకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం, సి.ఓ.ఈ. గౌలిదొడ్డికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, చౌదరి, శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది దాముక కమలాకర్, గోవర్ధన్, రాజన్న బుచ్చి లింగయ్య, ప్రకాష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలల భద్రతా, సైబర్ క్రైమ్ పై పోలీసుల అవగాహన

**కడెం,జూన్ 4, సూర్య మేజర్ న్యూస్ :**

పోలీస్ మహిళా నారా శక్తి కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ సిఐ అజయ్ మరియు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి , కడెం పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బందితో కలిసి కడం బస్టాండ్ ఏరియా ప్రాంతంలోని




మహిళలకు సైబర్ క్రైమ్ మరియు మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, వాట్సాప్/ఫేస్ బుక్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలను గూర్చి, సైబర్ నేరం జరిగినప్పుడు ఏవిధంగా ఫిర్యాదు చేయాలి, వివిధ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మోసపూరిత లింకులు, సందేశాలను ఏవిధంగా భద్రపరచాలి, మహిళలు, సురక్షిత ప్రయాణం, దొంగల బరిన పడకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే వివిధ ఆర్థికపరమైన మోసాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి అవగాహన కలిగించారు. మహిళలు ఏ దైనా సమస్య ఎదురైనప్పుడు డయల్ 100 ను సంప్రదించాలని అన్నారు.

## ఎంపీ గా వంశీకృష్ణ ఎన్నికై ఏడాది పూర్తయిన సందర్భంగా బెల్లంపల్లిలో సంబరాలు

**బెల్లంపల్లి, జూన్ 04, సూర్య మేజర్ న్యూస్:**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గడ్డం వంశీకృష్ణ ఎన్నికై ఏడాది పూర్తయిన సందర్భంగా బుదవారంబెల్లంపల్లి పట్టణంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో కేక్ కట్టేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి,రాష్ట్ర కార్యదర్శి సబ్బని




రాజనర్సులు ఈ సందర్భంగా మాట్లాడారు. ఎంపీ వంశీ కృష్ణ చిన్నవయస్సులోనే ఎంపీ గా ఎన్నికై చరిత్ర సృష్టించారన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే లు గడ్డం వివేక్ వెంకటస్వామి,గడ్డం వినోద్‌ల సహకారం, నియోజకవర్గాల ప్రజల ఆశీసులతో ఎంపీ గడ్డం వంశీకృష్ణ నియోజక వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఎంపీ రానున్న రోజుల్లో నియోజక వర్గాల అభివృద్ధికి కేంద్రంతో కోట్లాడి ఎక్కువ నిధులు తీసుకు వస్తారని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, మాల సంఘము సీనియర్ నాయకులు భూపేలి రాజేశ్వరావు తటిసేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బడులు నిలబడాలి

## చదువుల్లో అంతరాలు పోవాలి

### - పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి.

**బెల్లంపల్లి, జూన్ 04, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ బడులు నిలబడటంతో పాటు చదువుల్లో అంతరాలు పోవాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుదవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రచార జాతా రెండో విడతలో భాగంగా బుదవారం జాతా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. ఈ సందర్భంగా బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభకు నర్సిరెడ్డి ముఖ్యాతిదిగా హాజరై ప్రసంగించారు. ఈ సభకు టీఎస్ యుటిఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరాలు లేని చదువులకై అందరం మాట్లాడాలని పిలుపునిచ్చారు.తెలంగాణ చదువుల్లో మార్పు రావాలని, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, ఒకే కళాశాలలో, ఒకే యునివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర స్పందన వేదిక పనిచేస్తుందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ




బడులు,కళాశాలలు,యునివర్సిటీలు బడుగుల పిల్లల కొరకే అన్న చందంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను,కళాశాల లను కాపాడాలని డిమాండ్ చేశారు. చదువును ఎంత పెట్టి కొనగలిగే వారికి, అంత ఫీజుతో ప్రైవేటు రంగములో బడులు కళాశాలలు, యునివర్సిటీలు వచ్చాయన్నారు. పేదోడికి విద్యా అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో విద్యను ఎంత డబ్బు ఫీజుగా చెల్లించగలిగితే అంత గొప్ప. చదువులు లభిస్తాయని ప్రైవేటు విద్యా సంస్థలు నేడు చేస్తున్న ప్రచారం తల్లింద్రులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అధికాదాయ వర్గాలకు ఈ విధానము తమ ఆర్థిక హెరీదాను (దర్జాను) చూపించు కోవడానికి బాగా ఉపకరిస్తుందన్నారు. వ్యాపారంగా మారిన విద్య నేడు మధ్య తరగతి తల్లిదండ్రులకు ప్రాణసంకటంగా మారడంతో నేడు ప్రభుత్వ విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చలేక, ప్రైవేటు ఫీజులతో అప్పుల పాలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళిని విద్యాకమిషన్ చైర్మన్ గా,మరో ముగ్గురు సభ్యులతో తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.ఈ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన రిపోర్ట్ లో ఉన్న 21 పేజీల్లో ఉన్న అంశాలను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపీ మంగా, రాష్ట్ర నాయకులు ఏ. నాగమణి, ధనమూర్తి, మండల బాధ్యులు రమేష్ ,సుధాకర్, శివానంద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుకు చెంది బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### - తిర్యాణి మండల అధ్యక్షుడు హనుమండ్ల జగదీష్

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుకు చెంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమండ్ల జగదీష్ అన్నారు.




మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు బొల్లం స్వామి, జగదీష్ లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలను మోసం చేసుకుంటూ వస్తుందని మండిపడ్డారు. ప్రారంభించిన పథకాలు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఉన్న ప్రేమతో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రానున్న సర్పంచ్ మరియు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో మండలంలో అన్ని స్థానాలు కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన స్వామి, జగదీష్ లకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి అత్రం చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రాజయ్య,గాయంగి మల్లేష్, బుర్ర మధుకర్,హనుమండ్ల శంకర్, ఎడ్ల శంకర్, తిరుపతి,తోట వెంకటేశం, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## మంద కృష్ణకు సన్మానం

**మందమర్రి, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్.**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను మందమర్రి సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. పద్మశ్రీ అవార్డును కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు ప్రకటించిన నేపథ్యంలో గత నెల 27 తారీఖున రాష్ట్రపతి మురుమూరు చేతుల మీదుగా అవార్డు అందుకున్న శుభ సందర్బంగా మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసానికి చేరుకున్న మందమరి సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, కేంద్ర ప్రచార కార్యదర్శి వాసాల శంకర్, ఉపాధ్యక్షులు ఆసం శంకర్, ఏరియా సెక్రెటరీ నాయిని శ్రీనివాస్, నాయకులు శనిగారపు రాజేష్, పాత్రికేయులు సమ్మయ్య, నర్సింగా రావు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి వంశీ కృష్ణ మొదటి వార్షికోత్సవ

## పాలన విజయోత్సవాలు

**మందమర్రి, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్.**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మొదటి వార్షికోత్సవ పాలన విజయోత్సవాన్ని మందమర్రి మార్కెట్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం బి1 కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ నాయకుల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ లక్ష 35 వేల మెజార్టీతో అతి చిన్న వయసులో విజయం దక్కించుకున్న నాయకుడు గడ్డం వంశి అని అన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పదివేల పెన్షన్ ఇవ్వాలని పోరాడి 144 కోట్ల పెన్షన్ ఫండ్ మంజూరు అయ్యేలా చేసిన ఘనత వంశీ కృష్ణ కే దక్కుతుందని అన్నారు. అలాగే ఎల్లంపల్లి ముంపు గ్రామం బాధితులకు పరిహారం, కోల్ బెల్ట్ ఏరియాలో కరోనా కాలంలో నిలిపేసిన రైళ్ల పునరుద్ధరణ, రామగుండంలో ఎయిర్ పోర్టు కు కృషి, నవోదయ విద్యాలయాల ఏర్పాటు, ఎన్టిపిసి పవర్ ప్లాంట్ విస్తరణకు కృషి, త్రాగునీరు అందించేలా బోర్వెల్ లాంటి వివిధ అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టి పూర్తి చేయడం జరిగిందని, పెద్దపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శాయశక్తులా అహర్నిశలు కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు రెవెన్యూ అధికారులు ధరణిలో పరిష్కారం కానీ అనేక సమస్యలకు భూభారతి ద్వారా సులువుగా పరిష్కారం

**సారంగాపూర్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈనెల 20



వరకు భూభారతి సదస్సులు డిఎస్ పెండింగ్, మ్యూటేషన్, సాదా బైనమా కొనుగోలు, తదితర ప్రధాన సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమల్లోకి రావడంతో భూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజల చెంతకు వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన ప్రధాన భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలలో భూ భారతి సదస్సులు నిర్వహిస్తూ అధికారులు రైతుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ధరణి పోర్టల్ లో పరిష్కారం కాని అనేక సమస్యలకు చెక్ పెట్టేలా భూభారతి పోర్టల్ ని రూపొందించినట్లు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాలలో భూభారతి సదస్సులను ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. భూ విస్తీర్ణంలో తేడా,సాగు చేస్తున్నప్పటికీ పట్టాదార్ పాస్ బుక్ రాకపోయినా, నిషేధిత జాబితాలో ఉన్న భూమి సవరణ, పెండింగ్ మ్యూటేషన్, డిఎస్ పెండింగ్,భూమి రకం తప్పుగా నమోదైన, సాదా బైనమా ద్వారా కొనుగోలు చేసిన, మిస్సింగ్ సర్వే నెంబర్లు, పాత పట్టాదారు పాస్ బుక్ లలో ఎక్కువ విస్తీర్ణం ఉండి కొత్త పట్టాదారు పాస్ బుక్ లో తక్కువ విస్తీర్ణం నమోదు, కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలలో పేర్లు, కులం, లింగం తప్పుగా




నమోదు, తదితర సమస్యలపై అధికారులు దరఖాస్తులను స్వీకరించనున్నారు. గతంలో కొన్ని సమస్యలకు కలెక్టర్ పరిధిలో మాత్రమే పరిష్కారం లభించేది భూభారతి చట్టం అమల్లోకి రావడంతో తహసిల్దార్ పరిధిలోనే పరిష్కారమయ్యే అవకాశం ఉంది. కలెక్టర్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు తలకు మించిన భారంగా ఉండేది.నెలల తరబడి అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసినప్పటికీ సమస్యలకు పరిష్కారం లభించాలంటే చాలా కష్టతరం అయ్యేది భూభారతి అమల్లోకి రావడంతో తహసిల్దార్ పరిధిలోనే సమస్యలకు పరిష్కారం అయ్యే అవకాశం ఉండడంతో ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంది.

## బూజు పట్టి కుళ్లిపోయిన తినుబండారాలు అమ్ముతున్న బేకరీల నిర్వాహకులు

**కాగజ్నగర్, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ పట్టణంలోని పలు బేకరి లలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కుళ్ళిన, బూజు పట్టిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని విజేత హాస్పిటల్ ప్రక్కన గల బేకరీలో నిన్న ఒక్క వినియోగదారుడు కొన్న కేక్ బూజు పట్టి, దుర్వాసన



రావడం తో బేకరి యజమాన్యాన్ని ప్రశ్నించడంతో ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి ,అనే సమాధానం రావడం జరిగింది. ముఖ్యంగా బేకరీలలో చికేన్పఫ్, ఎగ్పఫ్, కర్రీపఫ్లో నాణ్యత లోపిస్తుందని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నపిల్లలు తినే ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలపై అయా యాజమాన్యలను ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఇలాంటి బేకరీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేటి తరానికి సింగరేణి చరిత్ర తెలియాలంటే మ్యూజియం ఏర్పాటు అవశ్యకత ఏర్పడింది

**రామకృష్ణాపూర్, జూన్ 04, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో మ్యూజియం ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఏర్పడిందన్న తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు, క్యాతనపల్లి మాజీ సర్పంచ్ గురజాల రవీందర్ రావు అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి నేడు 70 మిలియన్ టన్నుల ఉత్పత్తికి చేరి వేల కోట్ల లాభాల ఆర్జిస్తున్న సింగరేణి



యాజమాన్యం కొత్తగూడెం, గోదావరిఖని, బెల్లంపల్లి, హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో ఉన్నటు వంటి ప్రజలకు సింగరేణి చరిత్ర తెలిసేలా మ్యూజియంలు ఏర్పాటు చేసి సింగరేణి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని ఆకాంక్షించారు. మ్యూజియం ఎందుకు ఏర్పాటు చేయాలనే విషయంపై క్లుప్తంగా వివరించారు. మొదట్లో ఇల్లందు ఏరియాలో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని అప్పటి అధికారి విలియం కింగ్ గుర్తించి సింగరేణికి పునాది వేశారని తెలిపారు, మ్యూజియం ముందు సుమారు ఐదు అడుగుల ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. సుమారు 135 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి నాటి నుండి నేటి వరకు భూగర్భ గనులు, ఆ తర్వాత ఉపరితల గనుల ద్వారా పది రెట్లు అధికంగా బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపుతున్నదని పేర్కొన్నారు. కాబట్టి మ్యూజియంలు ఏర్పాటు చేసి మొట్ట మొదటి మేనేజర్, జనరల్ మేనేజర్, ఎంజిఎం, సిఎంఓ, సి అండ్ ఎండి లు ఇలా 200 డిపార్ట్మెంట్ ల గురించి ప్రదర్శించాలని సూచించారు. అలాగే నేటి తరానికి తట్ట, చమ్మస్, లాడిస్, నాటి కాలం నాటి క్యాంటీన్,టోపీ, లైట్లు, బూట్లు అనేక రకాల వస్తువులను చూపాలంటే మ్యూజియం అనేది అత్యవసరం కాబట్టి తప్పనిసరిగా యాజమాన్యం ఏర్పాటు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.రైలు నిలయం, బస్సు భవనం ఉన్నట్టే సింగరేణి మ్యూజియం ఏర్పాటు దిశగా అటు సింగరేణి, ఇటు ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో రవీందర్ తో పాటు అడ్వకేట్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## దేవుడ్పల్లి గ్రామాన్ని పునరావాస కేంద్రానికి తరలించాలి

### - ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్

**కాగజ్నగర్, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం దేవుడుపల్లి గ్రామస్తులు పునారా వాసం కల్పించాలని కోరుతున్నారు. గత 14 సంవత్సరాల క్రితం దేవుడు పల్లి గ్రామాన్ని అడా ప్రాజెక్టు ముంపు



ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించి వారి భూములకు నష్టపరిహారాన్ని అందజేసింది. 14 ఏళ్లు గడుస్తున్నా తమను పునరావాస కేంద్రానికి తరలించలేదు. గుత్తేదారుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం తమ ఇల్లులు కూలిపోయే స్థితిలో ఉన్నాయని అధికారులు స్పందించి తమను పురాణవస కేంద్రానికి తరలించాలని బుధవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావడం జరిగింది. వారికి జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మద్దతు తెలిపారు.

## భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**సారంగాపూర్,జూన్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వంజర్ తాంద్ర గ్రామాలలో భూభారతి సదస్సులను




నిర్వహించి రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించినట్లు సారంగాపూర్ మండల ఎమ్మార్వో శ్రీదేవి తెలిపారు.తాంద్ర గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సులో 12 మంది రైతులు తమ సమస్యలపై దరఖాస్తులను అందజేశారని,వంజర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సు లో 40 మంది రైతులు తమ సమస్యలపై దరఖాస్తులను అందజేశారని,ఆమె తెలిపారు.గురువారం రోజు పొట్యా,స్వర్ణ, గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తాంద్ర గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సులో ఎమ్మార్వో శ్రీదేవి,సర్వేయర్ యోహాన్,వంజర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ కే. రవీందర్, ఆర్ఐ వెంకట్ నర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జూన్ 4, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావవంతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ,





ఎస్టీ అట్రాసిటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతిరథం -ప్రజా చైతన్యం, ప్రచార రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలోనూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

### - సీఎం సహాయనిధితో పేద ప్రజలకు ఉపశమనం: - ఎమ్మెల్సీ

**కాగజ్నగర్ ,జూన్ 4, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలానికి చెందిన కమెరా నిమ్మబై సులుగుపల్లి అంకుభాయ్ బెజ్జూర్ కొరేత శ్రీశైలం లకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు 58000 రూపాయల చెక్కులను ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆస్పత్రులు పాలైన నిరుపేదల కోసం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు నిరుపేదలు ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వర్ రావు ,బెజ్జూర్ మాజీ సర్పంచ్ కొండ్ర జగ్గ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.